PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

మద్రాసు
సోమవారం
13-8-'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

సంపుటం: 60
సంచిక: 132
వెల: 4 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

విజయవాడలో స్థిరాస్తి అమ్మకం

ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో, అయోధ్యా నగరంలో రెండురోడ్ల మలుపులోగల సుమారు 330 చ.గ. స్థలం అందలి తాటియాకుల ఇల్లు, బావితో సహా అమ్మబడును. వివరములకు: డి. సుబ్రహ్మణ్యం, సరస్వతీ స్టోర్స్, స్వామి స్ట్రీట్, గాంధినగరం, చిరునామావద్ద సంప్రతించవలెను.



రాష్ట్రపతి ఆవేదన

ప్రతి పౌరునికీ బ్రిటిష్ కాలపు జైళ్లలోని సదుపాయాలు కలిగించినా చాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 12 :

బ్రిటిష్‌కాలపు జైళ్లలోని జీవన పరిస్థితులతో సమానమైన జీవన పరిస్థితులైనా ఈనాటి ప్రతి భారత పౌరునికి కలిగించబడితే చాలా సంతోషిస్తానని అప్పుడప్పు డంటుండేవాణ్ణి అని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఒక ఢిల్లీ పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో అన్నారు.

జాతీయోద్యమం సందర్భంగా ఆరోజుల్లో మేమంతా— జైళ్లకుపోవాల్సిందే. మాలో ప్రతి వారికీ భోజనం లభించింది. నిరంతరంగా పని ఉండేది. కనీస సదుపాయాలు వుండేవి. ప్రజల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచి రాజ్యాంగంలో ఉల్లేఖించబడిన ప్రాథమిక హక్కుల్లో కొన్నింటినైనా వారికి సమకూరిస్తే కాని వారిలో ఏర్పడిన వైరాగ్యంలా లగి పోదు. పనిచేసుకునే హక్కు, జీవనానికి తగు అవకాశాలుపొందే హక్కు ప్రజలకు సమకూర్చబడ్డప్పుడే వారికష్టాలుగట్టెక్కగలవు. ఆర్థిక విషయంలో అసంతృప్తి తొంగిచబడినప్పుడే దేశంలో నిజమైన స్థిరత్వం ఏర్పడగలదు, అని రాష్ట్రపతి అన్నారు.

బ్లాక్ మార్కెటీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్రపతి బహిరంగ లేఖలో చేసిన ప్రసంగాన్ని గురించి ప్రస్తావించగా శ్రీ గిరి నాకభ్యర్థనకు ఎలాంటి ఫలితంరావాలని ఆశించానో అ ఫలితం కమపించినందుకు చాలా సంతోషిస్తున్నాను. వినియోగదార్ల శ్రేయస్సును పరిరక్షించేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో, పౌర సంఘాలను ఏర్పాటు చెయాలి. ఈ సంఘాలు వంపిణీ విషయంలోనూ ధరలు పెరుగకుండా చూడటంలోనూ శ్రద్ధవహించాలి. అయితే ప్రజలు ఏ పరిస్థితుల్లోను చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదు.

సంమానికి వ్యతిరేకంగా ఏదైన జరుగుతున్నదని తెలియగానే ప్రజలు ప్రభుత్వానికి చెప్పాలి. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటుంది. అని ఆయన అన్నారు.

ప్రజలు గాంధీ కాలపు త్యాగ నిరతిని, సేవా నిరతిని తిరిగిఆవరచుకుంటే నావిస్వాతంత్ర్యం మనజాలదు అని ఆయన అన్నారు.

వ్యవసాయాన్ని సహకార ప్రాతిపదికపై పెంపొందించటం కుటీర పరిశ్రమలను చక్కగా పెంపొందించటం కొద్దిమంది ధనికులు మరింత ధనికులు కాకుండా సామాజిక ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించటం అనే విషయాలపై మన భవిష్యత్తు ఆధారపడుంటుందని రాష్ట్రపతి అన్నారు.

కంబోడియాలో శాంతి: అమెరికాకు సిహనౌక్ సూచన

పెకింగ్, ఆగస్టు 12 : యుద్ధంలో నలుగుతున్న కంబోడియాలో 'గౌరవప్రదమయిన శాంతి' ఏర్పడేట్లు చూసేందుకు అమెరికాకు శ్రీ నరోదం సిహనౌక్ ఒక సూచన చేశారు.

ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్ నుంచి నిన్న ఒక తంతి సందేశాన్ని సెనేట్‌లో మెజారిటీ నాయకుడు మైక్ మ్యాన్స్‌ఫీల్డ్‌కు పంపుతూ ఈ ప్రతిపాదన వివరాలను, శ్రీ సిహనౌక్ తెలియజేశారు. కంబోడియా దేశభక్తులుగా తాము కమ్యూనిజం కోసం ఎంతమాత్రం పోరాడడం లేదని ఆయన ఈ తంతిలో స్పష్టం చేశారు. ఇలా గౌరవప్రదమయిన శాంతి నెలకొనాలంటే కంబోడియాపై విమాన దాడులు, ఇతర రూపాలలో అమెరికన్ జోక్యం పూర్తిగా నిలిచిపోవాలని ఆయన సూచించారు. 'ఖమేర్ రివిల్లిక్' అనబడే దానికి ఏవిధమయిన సహాయము అందజేయకూడదని కోరారు. ఈ రెండూ పాటించబడితే 'అసంతృప్తికరమయిన గతం' మరచిపోయి అమెరికాతో దౌత్య సంబంధాలు తిరిగి నెలకొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

విదేశీ పౌరులను దౌత్య అధికారులను కంబోడియా వదలి వెళ్లాలని లేనిచో ఆపదకు, గురి కావచ్చునని హెచ్చరించారు. తమకు అనుకూలంగా ఉండే సైన్యాలు అతిత్వరలోనే వాంపెన్ ఆక్రమించగలవని కూడా తెలిపారు. లాన్—నాల్ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు త్రెంచి వేసుకోమని ఆయా దేశాలను ఆయన అర్థించారు. లేనిపక్షంలో యుద్ధానంతరం తమ ప్రభుత్వమే ఆ దేశాలతో సంబంధాలను తెగత్రెంపులు చేసుకోవడం జరుగుతుందని సూచించారు.

ఆగస్టు 15వ తేదీన కంబోడియాపై అమెరికా బాంబు దాడులు నిలిపి వేయబడుతాయి. ఈలోగానే సిహనౌక్ ఈ హెచ్చరిక చేశారు. ఈ ప్రకటన కేబుల్ ద్వారా టోకియోలోని వార్తాసంస్థకు అందజేయబడింది.

వాంపెన్‌కు గిరిల్లా సైన్యాల వలన విట్టి ప్రమాదము లేదని, నగరం నుంచి వెడుతున్న ప్రభుత్వ సేనలకు ప్రతిఘటనే లేదని కంబోడియా హైకమాండ్ ప్రకటించింది.

భద్రాద్రిగుడిలో వెండి రేకుల తాపడం

హైదరాబాద్, ఆగస్టు 12 : భద్రాచలం దేవాలయం, అంతరాలయం గోడలకు వెండి రేకులు తాపడం చేస్తున్నారని, ఈ కార్యక్రమం త్వరలో పూర్తవుతుందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ పి. నాగిరెడ్డి తెలియజేశారు.

2 లక్షల గ్రాముల వెండికిపైగా ఈ రేకులకు వినియోగిస్తున్నారు. శ్రీమద్రామాయణంలో పర్ణశాల, భద్రాచలంకు సంబంధించిన ఘట్టాలను ఈ రేకులపై చిత్రిస్తారు.

లోకోసిబ్బంది సమ్మె విరమణ!

న్యూఢిల్లీ, ఆగస్టు 12: 11 రోజులుగా సాగుతున్న లోకో కార్మికుల సమ్మె నేటి సాయంత్రము విరమించబడగలదు.

14 గంటల షిఫ్టుకు బదులు 8 గంటల షిఫ్ట్ కోరిన లోకోకార్మికులు ప్రభుత్వం ప్రతిపాదించిన 10గంటల షిఫ్టును అంగీకరించారని లోకోసిబ్బంది కార్యాచరణసంఘంనభ్యులు నేటి ఉదయం రైల్వేశాఖ ఉపమంత్రి మహమ్మద్ షఫీకుదిసేసిన కలుసుకున్నప్పుడు, ఈ విషయం విదితంచేశారని తెలుస్తున్నది.

నేటిసాయంత్రం కార్మికనాయకులు రైల్వే మంత్రిని కలుసుకున్నప్పుడు సమ్మె విరమణ లాంచనంగా ప్రకటించబడగలదు.

సమ్మె విరమించబడిన ఆరువారాలలోపున 10 గంటలషిఫ్టు అమలుచేయబడగలదనీ, ఆ తరువాత ఇతర కోర్కెలపై మంతనాలు ప్రారంభం కాగలవనీ తెలుస్తున్నది.

ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 12: నగరం నడిమటిభాగంలో పటేల్‌నగర్‌లోవున్న సూపర్ బజార్ వెలుపల ప్రదర్శనలు జరుపుతున్న సుమారు 2 వేల మంది జనసంఘ్ కార్యకర్తలను చెదరగొట్టటంకోసం పోలీసులు నేడు 12 బాష్పవాయుగోళాలు పేల్చారు. పటేల్‌నగర్ నిర్వాసు లుంటున్న ప్రాంతం.

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నందుకు "ప్రజల ఆగ్రహాన్ని" వ్యక్తపరచటంకోసం యీ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ప్రదర్శకులు రాళ్లు గిరవాటు చేయటంలో 22 మంది పోలీసులు గాయపడ్డట్లు తెలియ వస్తున్నది.

ఢిల్లీ పోలీస్ ప్రతినిధి ఒకరు చెప్పినదానిని బట్టి ప్రదర్శకులు, సూపర్ బజార్ భవనంపైన, దానిని కాపాడాలన్నున్న పోలీసుదళంపైన రాళ్లు విసిరారని తెలుస్తున్నది.

పరిస్థితి యిప్పుడు అదుపులోకి వచ్చినట్లు చెప్పబడు తున్నది.

పాక్ ప్రధానమంత్రిత్వం: భుట్టో-నూరానీ పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : పాకిస్తాన్ కొత్త రాజ్యాంగం క్రింద ప్రధానమంత్రి పదవికి నేటి మధ్యాహ్నం జరుగనున్న ఎన్నికలో పీపుల్స్‌పార్టీ అభ్యర్థి అయిన శ్రీ భుట్టోకు పోటీగా ప్రతిపక్షాలవారు మౌలానా షా అహ్మద్ నూరానిని నమస్థిగా నిలిపారు. శ్రీ నూరానీ జమియత్‌ఉల్—ఉలేమా—ఇ—పాకిస్తాన్ పార్టీ నాయకుడు.

భారత్-పాక్ చర్చల లోపున బాంగ్లాదేశ్‌తో మంతనాలు

—స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఆగస్ట్ 8న భారత్—పాక్ చర్చలుపునరుద్ధరించబడేలోపున భారత్—బాంగ్లాదేశ్‌లు మంతనాలు జరుపగలవని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నిన్న యిక్కడ అన్నారు.

ఒట్టావా నుండి తిరిగి వచ్చిన శ్రీ సింగ్ నిన్న తమకు విమానాశ్రయంలో కలుసుకున్న విలేఖరులతో మా న్లడుతూ ఢిల్లీ చర్చల ఫలితం ఎలా వుంటుందో యిప్పుడేచెప్పటం కష్టమన్నారు.

ఏప్రిల్ 14న భారత్—బాంగ్లాదేశ్‌లు చేసిన సమిష్టి ప్రతిపాదన మేరైన ప్రాతిపదిక అని, ఉభయదేశాలూ యింకా విశ్వసిస్తున్నాయని ఆయన అన్నారు.

ఒట్టావాలో జరిగిన కామన్వెల్త్ సమావేశం, సింగపూర్, లండన్, సమావేశాలకన్నా చాలా హాయిగా జరిగిందనీ, ప్రిటన్ సమిష్టి విలేఖరోపేరనా, కామన్వెల్త్ దేశాలు ఒకే కుటుంబంగా కొన సాగాలనే కోరికను ఈ సమావేశంలో లభివ్యక్తం చేశాయనీ ఆయన అన్నారు.

మద్రాసు ఐ. ఐ. టి. ఉద్యోగుల ఆందోళన

మద్రాసు, ఆగస్టు 12: అడయారులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉద్యోగులు తమ కోర్కెల సాధనకై గత ఏప్రిల్ 3 వ తేదీనుండి ఆందోళన జరుపుతున్నారు.

పనినిబట్టి జీతం పొందేవారు తాత్కాలిక ఇంజనీరింగ్ సిబ్బంది ఉద్యోగాలను శాశ్వతం చేయాలని, ఇతర శాఖలలో ఎదేరకమైన ఉద్యోగులలో సమానంగా జీతాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

3, 4 తరగతి ఉద్యోగులకు ప్రమోషను అవకాశాలు, లాబొరేటరీ, స్టోరు అటెండర్ల జీతాల సవరణ, అదనపు పనికాలం భత్యం తదితర కోరికలను తెలియచేస్తూ సంస్థ డైరెక్టరుకు ఒక వినతిపత్రం సమర్పించారు.

ఉద్యోగుల కోరికలను యాజమాన్యం అంగీకరించనందున ఆందోళన కొనసాగుతున్నది.

రాజధానిలో వినియోగదారుల సంఘాల కృషి: ధాన్యాలదొంగనిల్వలపట్టివేత

హైదరాబాదు, ఆగస్టు 12: గత బుధవారంనాడు అంబర్‌పేటలోని చౌక ధర దుకాణాలనుంచి చికటి బజారుకు 10 బస్తాల చక్కెర, 3 బస్తాల గోధుమ తరలించబడుతూండగా వినియోగదారుల రక్షణ సంఘంవారు అడ్డగించి మంచి పని చేశారు. పై సంఘం అంబర్‌పేట కమిటీ సభ్యుడు శ్రీ చింతల మల్లయ్య ఈ చీకటి బజారు వ్యాపారం జరుగకుండా అడ్డగించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు జరుపుతున్నారు.

కైరతాబాద్, అంబర్‌పేట, ఎల్లారెడ్డిగూడా, సనత్‌నగర్, వంజగుట్ట, సోమాజీగూడాల వార్డ్ సంఘాల కన్వీనర్ల, సభ్యులు సమావేశంలో మాట్లాడుతూ, ఆ యా ప్రాంతాలలోని దుకాణాల యాజమానులు ప్రజలకు ఆహార ధాన్యాలను న్యాయమైన ధరలకు విక్రయించవలసిందిగా కోరమని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ కోరారు.

వార్డు సంఘాల సభ్యులు వ్యాపారస్థులను ఒక కంట కనిపెడుతూ, మరోవంక ప్రజలకు కావలసిన మొత్తంలో ఆహార ధాన్యాలు సకాలంలో సరఫరా అయ్యేట్లు చూడాలని ఆయన సలహా ఇచ్చారు.

మాజీమంత్రి శ్రీ ఎం. ఆర్. శాంతారావు వినియోగదారుల సంఘం కార్యదర్శి శ్రీ కె. ఎస్. నారాయణ కూడా సమావేశంలో ప్రసంగించారు. ఈ సంఘం కార్యక్రమాన్ని, ధరల పెరుగుదలను అరికట్టేందుకు తీసుకున్న చర్యలు ఈ సమావేశానికి వివరించడం జరిగింది. చక్కెర, ఆహార ధాన్యాల దొంగ నిల్వలను కనిపెట్టి పోలీసులకు అప్పగించడంలో ఇంతవరకు వార్డు సంఘాలు చేసిన కృషిని అధ్యక్ష, కార్యదర్శులు మెచ్చుకున్నారు.

తెలంగాణా జూనియర్ కళాశాలల, ఉన్నత పాఠశాలల విద్యార్థుల కార్యాచరణ సంఘం వారు బుధవారం ఇక్కడ సమావేశమై ప్రధానావసర వస్తువుల ధరలను ప్రభుత్వం అరికట్టలేకపోయినందుకు విమర్శించారు. ఆహార సంక్షోభ హెచ్చు ఖర్చులు చెస్తూ ఇతర వ్యాపారస్థులన్నా అధ్వాన్నమైనందుకు మధ్యతరగతి, పేదల జీవితం దుర్భరమవుతోందని అభిప్రాయపడ్డారు. కార్యాచరణ సంఘాధ్యక్షులు శ్రీ ఎం. అశోకనాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. వివిధ కళాశాలలకు, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు 150 మంది సభకు హాజరైనారు.

ఆహార ధాన్యాల సేకరణను ప్రభుత్వం స్వీకరించాలని, ఇల్లల్లోను, పట్టణాల్లోను చట్టబద్ధమైన రేషనింగు పెట్టాలని, బియ్యం కిలో రూపాయి చొప్పున, గోధుమ కిలో 80 పైసల చొప్పున, ఇతర అవసర వస్తువులు సరసమైన ధరలకు లభించేట్లు చేయాలని ప్రభుత్వాన్ని సంఘంవారు కోరారు. బజారుల దగ్గర, సచివాలయం దగ్గర ఈనెల 24న ప్రదర్శనలు చెయ్యడానికి, కలెక్టరు కార్యాలయం ఎదుట వంతులవారీ నిరసన దీక్ష చెయ్యడానికి సభవారు తీర్మానించారు.

ప్రస్తుత నిత్యావసర వస్తువుల కొరతను అవకాశంగా తీసుకుని ధరలను పెంచవద్దని సంఘ వ్యతిరేకశక్తులను నగర జనసంఘం అధ్యక్షుడు శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ హెచ్చరించారు. కాలానికనుగుణంగా మారమని వారిని ఆయన కోరారు. ఆకలిగొన్న ప్రజల కష్టాలను తగ్గించేందుకు బియ్యం కిలో రూపాయికి అమ్మకపోయినట్లయితే జనసంఘం అందుకు పూనుకుని బలవంతంగా వారు అలా అమ్మేట్లు చేయవలసి రావచ్చునని ఆయన అన్నారు.

భారత-రష్యాల మైత్రీప్రాధాన్యం శ్రీజగ్జీవన్ రాం వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: భారత్—రష్యాల మధ్య స్నేహం ప్రపంచంలో శాంతి ప్రయత్నాలను బలపరిచి, ఉద్రిక్తతలను తగ్గించడానికి తోడ్పడిందని రక్షణశాఖమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నిన్న నిక్కడ తెలియజేశారు.

భారత అంగబలం, బుద్ధిబలం, సోవియట్ యూనియన్ శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన అభివృద్ధి కలిసి ఉభయ దేశాల ప్రజల సంక్షేమాభివృద్ధికి, ప్రపంచశాంతిని బలపరచడానికి తోడ్పడగల కొత్తశక్తిని సృష్టించేందుకు తోడ్పడగలవని ఆయన అన్నారు.

భారత— రష్యాల శాంతి స్నేహ సహకార సంధి రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

భారతదేశం, రష్యాలు శాంతిని కోరుతున్నాయని, భారత ఉపఖండంలో ఏ శక్తినీ ఉద్రిక్తతలు పెంచివివ్వనివి రక్షణమంత్రి అన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ అమెరికా సందర్శనను ప్రస్తావించి, తరి గ్రేటమైన చరిత్రలో మాత నాధ్యాయాన్ని సృష్టించిందని, సోవియట్ ప్రజల దూరదృష్టినది సూచిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి మాస్కోలో మాజీ భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ అధ్యక్షత వహించారు. భారత, రష్యాలమైత్రిని కాపాడి పెంపొందించేందుకు ప్రజలు కృషి చేయాలని ఆయన అన్నారు.

బంగారం ధర తగ్గుముఖం

బొంబాయి, ఆగస్టు 12: బంగారం ధర రెండువారాల్లో ఎంత త్వరితగతిన పెరిగిందో క్రిందటి వారం అంత త్వరితంగా పడిపోయింది.

అధిక విలువగల నోట్లను చెలామణి నుండి ఉపసంహరించే ప్రతిపాదన ఏదీ లేదని ఆర్థికమంత్రి రాజ్యసభలో స్పష్టంచేయటం యిందుకు కారణంగా భావించబడుతున్నది.

5 వేల రూపాయల ధర పలికిన విదేశీ బంగారం బిస్కెట్ ఒక వారం లోపున 4100 రూపాయలకు పడిపోయింది. అదే విధంగా పది గ్రాములు రు. 398 పలికిన స్టాండర్డ్ బంగారం ఇప్పుడు రు. 356 కు పడిపోయింది.

లండన్, తదితర అంతర్జాతీయ మార్కెట్లలో కూడా బంగారం ధర తగ్గుముఖం పట్టటంకూడా యిందుకు కారణమని చెప్పబడుతున్నది.

కార్మికులకు తాత్కాలిక సహాయం

ఎలెక్ట్రిసిటీబోర్డు అంగీకారం

హైదరాబాద్, ఆగస్టు 12 : జీవన మార్కాందుష్ట్యా కార్మికులకు తాత్కాలిక సహాయం మంజూరు చేయడానికి రాష్ట్ర ఎలెక్ట్రిసిటీబోర్డు అంగీకరించింది.

మాజీమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి, బోర్డు అధ్యక్షునిమధ్య సమావేశం ఫలితంగా ఈ ఏర్పాటు జరిగింది.

కార్మికుల సమస్యల పరిశీలనకు బోర్డు నుండి డివిజన్‌స్థాయికి శాశ్వత రాయబార సంఘాల ఏర్పాటుకు కూడా బోర్డు అంగీకరించింది.

గుంటకల్లు, ఆగస్టు 12: ఇక్కడ వారం రోజులుగా పాలపాడి దబ్బాలు దొంకడం లేదు. చీకటి బజారులో వీటిని కొనలేక ప్రజలు యిబ్బంది పడుతున్నారు.

మావో హత్యకు ప్రయత్నాలు

లండన్, ఆగస్టు 12 : మార్షల్ లిన్ పియావో ప్రాబల్యంపై చైనా అధ్యక్షులు మావోను హత్య చేయడానికి 1971 సెప్టెంబరు 12న జరిగిన మూడు ప్రయత్నాలను గురించి చైనా కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు ఒక వివరమయిన నివేదికను పరిశీలించబోతున్నది. నండే క్వెమ్పులో ఆస్ట్రేలియన్ జర్నలిస్టు విల్ క్రాఫోర్డ్ బుర్చెట్ వ్రాసిన ఒక వ్యాసం ఇవాళ ప్రచురించబడింది. అందులో ఈ విషయం తెలుపబడింది. ఆ నివేదికలో ఈ క్రింది వివరాలున్నాయి.

షాంఘై నుంచి పెకింగ్‌కు మావో ఒక రైలులో ప్రయాణం చేస్తూ వున్న సమయంలో ఛానిని భాంబుతో ప్రేల్చివేసే ప్రయత్నం జరిగింది. కాని కుట్రదారుడయిన అధికారి భార్య ఈ సంగతి బయటపెట్టి అతన్ని అప్రమత్తం చేసింది.

మొదటిది విఫలమయితే రెండవ బాంబు ప్రేలవలసివుండేది. కాని మావో ఎందుకో రైలు దిగి రోడ్డు మార్గాన ప్రయాణం సాగించారు.

మావోకు స్వయంగా తాపే ఏదో సందేశం ఇవ్వాలని ఒక అధికారి పట్టుబట్టగా ఆయనను అరెస్టు చేయడం జరిగింది.

ప్రకటన

ఆగస్టు 15 వ తేదీ బుధవారం 'ఆంధ్రపత్రిక' 16 పేజీలతో వెలువడుతుంది. వెల 25 పైసలు. (విమానంద్వారా 30 పైసలు.) పాఠకులు, ఏజంట్లు గమనించవలెను

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

శ్రీరామకృష్ణా ఐరన్ & హార్డ్‌వేర్ కంపెనీ
కందులవారివీధి. శివరామయ్యర్ హోటల్‌వద్ద. విజయవాడ-1.

గమనిక:- మానవ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వారికి, బిల్డింగ్ కంట్రాక్టర్లకు, ఐరన్ & హార్డ్‌వేర్ మర్చంట్స్‌కు, ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంటు వారికి పనికివచ్చు బోల్టులు, నట్టులు మరమేకులు, వర్మాజాగడియలు, హేండిల్సు, అల్యూమినియం బోడింగ్ సామానులు ఇంకా అనేక రకముల హార్డ్‌వేర్ సామానులు సరసమైన ధరలకు హోల్‌సేల్ & రిటైల్‌గా లభించును.

మేనేజింగ్ పార్టనర్ - కనిగిచర్ల శేషయ్య

ఫోన్ నెం. 75052 (షాపు & నివాసము)

ప్రతి నోట....ప్రతి ఓట....ప్రశంసింపబడుతున్న ఒకే ఒక చిత్రం!

దేవుడు చేసిన మనుషులు

తెలుగు చలన చిత్ర చరిత్రలో....కనీ వినీ ఎరుగని వసూళ్లు ప్రారంభించిన తొలి సంచలన చిత్రం!!

దేవుడు చేసిన మనుషులు

33 కేంద్రాలలో.... మొదటి రోజునే

రూ 2,81,247-00 లు

వసూలు చేసి కొత్తరికార్డు సృష్టించిన ఏకైక చిత్రం!

కృష్ణ సమర్పించు
PADMALAYA PICTURES
పద్మాలయా పిక్చర్స్

దేవుడు చేసిన మనుషులు

కథ-నిర్మాత: జి. హనుమంతరావు
దర్శకత్వం: వి. రామచంద్రరావు B.A. (Hons)
నిర్మాణం: జి. ఆదిశేషగిరిరావు B.Sc.
ఎస్టమన్‌కలర్
THARAKRAMA
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: పి.యస్. ఆర్. స్వామి W.I.C.A.
సంగీతం: రమేష్ నాయుడు
పైనూరు: మూవీలాండ్ మూవీస్

ఆర్పు: తారకరామా ఫిల్మ్స్ నీడెమ్: నవభారత్ ఫిల్మ్స్ పైజాం: శ్రీతారకరామా ఫిల్మ్స్

వేలం ప్రకటన

S.M.A. సోమసుందర మొదలియార్, సేల్స్ బ్రోకర్ నెం. 1,52 కోదండరామగుడి వీధి, నీళాంబరకుప్పం రైల్వే స్టేషను నెం.1 68 కిరవద్ద కుదువవుంచిన నగలు వాయిదాపోయినప్పటికిన్ని వానను తీసుకోనని కుదువ నగలను నీళాంబర కుప్పం కోదండరామగుడి నెం. 1 52 అంగడి వద్ద 4.9.73వ తేదిన ఉ.10 గం నుండి బహిరంగంగా వేలం వేయబడును. సటకల శ్రీరాములు శెట్టి, ప్రభుత్వం అనుమతించిన సేలందారు, నెం. 12– 6– 144, బజారువీధి, చిత్తూరు.

అనకాపల్లి కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, తుమ్మపాల, అనకాపల్లి, ఆర్.ఎస్.

కావలెను

"అప్రెంటిస్ డిస్టిలరీ సూపర్‌వైజర్" పుష్యోగమునకు తగిన యోగ్యతలు గల అభ్యర్థి కావలెను.

అర్హతలు: బి.టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) రిజిస్టరేషన్: ఎన్నికైన అభ్యర్థికి మొదటి సంవత్సరం అన్ని కలుపుకొని రు. 300/— చెల్లించబడును. రెండవ సంవత్సరంలో నెలకు రు. 400 వంతున చెల్లించబడును. ఈ రెండు సంవత్సరములు ప్రొబేషను కాలముగా పరిగణించెదరు. ప్రొబేషను కాలమును సంతృప్తి కరముగా పూర్తి చేసిన అభ్యర్థుల సర్వీసు రెగ్యులరైజు చేసి తగిన స్కేలు, హోదా నిర్ణయింపబడును.

ఇంటర్వ్యూకు పిలిచిన అభ్యర్థులకు సమాచార మార్గంలో రాను పోను మూడవ తరగతి టార్జీలు చెల్లించబడును. దరఖాస్తులు సర్టిఫికేట్లు యోగ్యతా పత్రములు వగైరాలు ఈ క్రింది సంతకపుదారునికి 20 ఆగస్టు 1973 తేదీన, ఆ లోగా అందవలెను.

(సం) వి. చిరంజీవి,
సెక్రటరీ.

దక్షిణ రైల్వే

గంతకల్లు డివిజన్
"అడ్వెర్టైజ్—ఏ"
టెండరు నోటీసు నెం. 4 1973

ఈ క్రింద వివరించిన పనులకు డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) దక్షిణ రైల్వే, గుంతకల్లు వారిచే సీలు వేసిన టెండర్లు దాఖలుచేయ గోరబడుచున్నవి. సదరు టెండర్లు వారిచేత తేది 30—8—1973 నాడు సాయంత్రము 3 గంటలవరకు అందుకొనబడును. మరియు సదరు టెండర్లు అదే దినము సా. 3—30 గంటలకు తెరువబడును.

పనిపేరు:— తేదీ 1—4—1973 నుండి 31—3—1974 వరకు యీ క్రింది సెక్షనులలో ప్రోగువడగల ఆర అంగుళం (½") వరి మాణమునకంటే తక్కువగల సిండర్ అషెస్ ఖరీదు చేయుట మరియు విక్రయించుట.

(1) సెక్షన్ నెం. 3—రేణిగుంట స్టేషన్ హద్దులు. ఎర్నెస్టు సొమ్ము రు. 3000.

(2) టెండరు ఫారము ఖరీదు (తిరుగు జమరాదు) రు.5/—ఈ మొత్తము డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు, లేక దక్షిణ రైల్వేమీది యే స్టేషన్ మాస్టర్‌నకు గాని చెల్లించవలెను. మరియు అందుకై పొందిన రశీదుకు టెండరు ఫారముల నప్పయికి గాను పంపు అభ్యర్థనకు జతపర్చి పంపవలెను. ఈ ఫారములను పోస్టు ద్వారా పొందగోరువారు సదరు టెండరు డాకుమెంట్లు రిజిస్టర్డు పోస్టు ద్వారా మాత్రమే పంపబడును గావున, రిజిస్ట్రేషన్ మరియు యితర చార్జీల కొరకు రు. 2/—ల మొత్తం అదనముగా పంపవలెను.

(3) టెండరు ఫారములు తేదీ 29.8.73 సా. 3 గంటలవరకు జారీ చేయబడును.

(4) డివిజనల్ పే మాస్టర్/దక్షిణ రైల్వే, గుంతకల్లు వారి వద్ద ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్ చేయుటకు కడపటి తేదీ మరియు వేళ: 29.8.1973 సా. 3 గంటలు.

డివిజనల్ సూపరింటెండెంటు
(వర్క్స్) / గుంతకల్లు.

గంటల పంచాంగం

సమాదినం. శ్రావణ శుద్ధ చతుర్దశి 1973 ఆగస్టు 13 సోమవారం శుద్ధ చతుర్దశి ఉ. 6–27, శ్రవణం రా. 11–24, వర్జ్యం రా. 3–40 ల 5–22 కు. 1973 ఆగస్టు 14 మంగళవారం శుద్ధ పూర్ణిమ ఉ. 7–47, ధనిష్ట రా. 1–02, వర్జ్యం లేదు.

సెలవు

13 వ తేదీ సోమవారం శ్రావణ పూర్ణిమ కారణంగా మా కార్యాలయమునకు సెలవు. కనుక, 14 వ తేదీ మంగళవారం పత్రిక వెలువడదు.

మేనేజరు.

ఫిల్మ్ స్లయిడ్స్

X క్లాసు ఫిలిం స్లయిడ్స్ నాచురల్ సైన్సెస్ సైన్స కావలసిన వారు మోడరన్ ఆడియో విజువల్ ఎయిడ్స్, 45 బ్రహ్మాణ్య నగర్, సైదాబాద్, హైదరాబాద్500036ను సంప్రదించవచ్చును. ఫోన్: 59344

16–8–73 తేదీ రాత్రి 9–30 గంటలకు వివిధ భారతిలో
సురేష్ మూవీస్
"జీవన తరంగాలు"
శతదినోత్సవ విశేషాలతో
ప్రత్యేక రేడియో కార్యక్రమం
వినండి!

14–8–73 రాత్రి గం. 9.30లకు
వివిధ భారతిలో
ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ వారి
"పల్లెటూరి బావ"
ప్రత్యేక రేడియోకార్యక్రమం
వినండి!

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజియన్ ఆఫీస్: హైదరాబాద్–500004
No. E 25 (51)/73-Cont.
తేదీ 6–8–1973
టెండరు నోటీసు

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి చెందిన నెల్లూరు, మోథరన్ రైస్‌మిల్లు వద్ద 1973 సెప్టెంబరు 6వ తేదీ నుండి గాని లేక అటుపైన తీర్మానింపబడు తేదీనుండి గాని 2 వంతులు ఆహార ధాన్యముల లోడింగు, అన్‌లోడింగు మరియు రవాణా పనులు చేయుటకై కంట్రాక్టర్లను నియమించుటకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి తరపున మరియు వారి కొరకు సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిచే టెండర్లు కోరబడుచున్నవి.

ఇందుకు సంబంధించిన టెండర్లు (ఇతరులకు మార్చగూడనివి) నిర్ణీతఫారములో, సెట్టు ఒకటికి రు. 10 (రూపాయలు పది మాత్రము) వంతున చెల్లించి, (తిరుగు జమరాదు) పొంది, సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి తేదీ 1— సెప్టెంబరు 1973 నాడు సా. 3 గంటలలోగా చేరునట్లు దాఖలు చేసికొనవలెను. ఈ టెండర్లు రీజనల్ ఆఫీసునందు తేదీ 1—సెప్టెంబరు 1973 నాడు సా. 4 గంటలకు తెరువబడును. టెండర్లతో కూడా యెర్నెస్టు సొమ్ము క్రింద రు. 1000 (ఒక వెయ్యి రూపాయలు మాత్రము) డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో యే షెడ్యూల్డు బ్యాంకు నుండి గాని, సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి చెల్లించబడునట్లుగా పొంది పంపవలెను. ఎర్నెస్టు సొమ్ముతో పంపనట్టియు, మరియు షరతులతో పంపనట్టియు టెండర్లు అంగీకరించబడకపోవచ్చును. విజయము పొందిన టెండరు టెండరు అంగీకరింపబడిన తేదీ లగాయతు ఒక వారములోగా సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రు. 3750 (రూపాయలు మూడువేల యేడు వందలా యెభై మాత్రం) దాఖలు పర్చవలెను. టెండరు అంగీకరింపబడిన తేదీనుండి ఒక వారములోగా సెక్యూరిటీ డిపాజిట్‌లో 50% డిపాజిట్ చేయుటకున్నూ మిగిలిన మొత్తమును కంట్రాక్టునకు సంబంధించి ఆమోదింపబడిన ప్రతి బిల్లు నుండి 5% మినహాయించుటద్వారా భర్తీ పెట్టుటకు కూడా అవకాశము యివ్వబడును.

టెండర్లు పెట్టదలచిన వారు రైసు మిల్లునకు విచ్చేసి, తమ లాభము కొరకే అచ్చట గల లోడింగ మరియు అన్‌లోడింగ్/అన్ లోడింగు మరియు లోడింగు పాయింట్లను పరిచయము చేసికొనగోరడమైనది. టెండరు ఫారములు తేది 16 ఆగస్టు 1973 నుండి 31 ఆగస్టు 1973 వరకు ఉదయము 10 గంటల మొదలు సా. 4 గంటల వరకు అమ్మకమునకు సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి వద్దను మరియు ది డిస్ట్రిక్టు మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నెల్లూరు వారి వద్దను లభించును.

టెండరు ఫారములకై పంపబడు దరఖాస్తులు తేది 31 ఆగస్టు 1973 తరువాత అందుకొనబడిన యెడల, అవి గుర్తింపబడవు. కాబట్టి టెండరర్లు, వానిని తగినంత ముందుగా తీసికొని, కంట్రాక్టునందలి షరతులు మరియు నిబంధనలను చక్కగా తెలిసికొనగోరడమైనది.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

31 వ సర్గ

తస్య పుత్రః ప్రియో జ్యేష్ఠః
తారాధివనిభాననః
రామోనామ విశేషజ్ఞః
శ్రేష్ఠః సర్వధనుష్మతామ్ ॥ ౧

ఆ దశరథమహారాజు పెద్దకొడుకు శ్రీరాముడు. ఎంతో ముద్దుకొడుకు. పున్నమి చందమామలాగా చక్కని చల్లని నగుమోమువాడు. సూక్ష్మధర్మాలతో సహా ధర్మవిశేషాలన్నీ తెలిసినవాడు. విలుకాండ్రలో మేటి.

రక్షితా స్వస్య వృత్తస్య
స్వజనస్యాపి రక్షితా
రక్షితా జీవలోకస్య
ధర్మస్య చ పరంతపః ॥ ౬

తన ధర్మప్రవృత్తిని కాపాడుకునే శక్తి గలవాడు. అలాగే తనవారు అని అనిపించుకుని తన ఆశ్రయంలో జీవిస్తున్న వారినీ, వారి సంప్రదాయాలనూ కాపాడే ఉదార బుద్ధి గలవాడు. సమస్త జీవుల జీవితాలకూ ఆధారమైనవాడు. ధర్మవృద్ధికి చేయూత శ్రీరాముడు. పగవారిని మండబెట్టడములో భాస్కరుణ్ణి మించిన ప్రతాపశాలి.

(ఎదుటివారికి నీతులూ నియమాలూ చెప్పడానికి అందరూ బుద్ధిమంతులే. తమ దగ్గరకు వచ్చేవరికి వున్నత్రాలు మూసి వేస్తారు. 'ఒజ్జలపుచ్చకాయ' కథలాగ.

'ఈనాడు ఏకాదశి సోమవారం. పుచ్చకాయ తినకూడదు' అని యింటింటా తిథి వార నక్షత్రాలూ, మంచిచెడ్డలూ చెప్పే పంచాంగం బ్రాహ్మడు ఆనాడు ఇంటికి వస్తూ బజారులో పుచ్చకాయ కొనితెచ్చి భార్య చేతికిచ్చి కూరవండమన్నాడట ఉల్లిపాయలా వేసి. ఆ మాట కాలుల్లాలు తెల్లబోయి 'ఏమండీ! యివాళ ఏకాదశి సోమవారం. పుచ్చకాయ తినకూడదని మీరేగా మన పొరుగింట చెప్పారు. మనింట యీనాడు ఇది కూరా?. . . . . అని అడిగిందట! అప్పుడా ఒజ్జగారు 'ఒసేవ్! ఆ వేషధంపార్టీలోళ్ళకే. మనింట చెప్పానా?. . . . . అక్కరమాలిన సందేహాలు వదలిపెట్టు. చక్కగా కమ్మగా కూర వండిపెట్టు—' అన్నాడట!. . . . . తనధారకావస్తే తగువులేదన్నారు పెద్దలు. ఇదీ ఒజ్జల పుచ్చకాయకథ'. . . . . రాముడు చెప్పడమేకాదు. చేసి చూపేవాడు. కనకనే ఆదర్శపురుషుడయాడు. ఏ ధర్మం అనుసరణీయమో దానిని తా నాచరించి ఎదుటివారిచే చేయించేవాడు.

విత్తాన్ని (ధనాన్ని) సంరక్షించుకోడంముఖ్యం కాదు. వృత్తాన్ని (ప్రవర్తనను) సంరక్షించుకోడం ముఖ్యం. . . . .

అలాగే విత్తాన్నీ, వృత్తాన్నీ స్వధర్మ సంప్రదాయాలనూ, స్వాశ్రయులైన ప్రజల మనుగడనూ రక్షించడంలో చేలుమడిచి చెప్పదగ్గ మొదటి వ్యక్తి రాముడు.

రాముడు ధర్మ రక్షణకు జన్మించాడు. ధర్మాచారుడే రాముడు.)

(సశేషం)

దినఫలం

తేదీ 13–8–1973 సోమవారం
శక సం 1895 శ్రావణ మాసం 22

మేషం:— మీకు ముమ్మందు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం:— ఈ దినం మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిథునం:— ఉద్యోగంలో అవసరమైన శ్రమకు గురి కాగలరు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కర్కాటకం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. ఏనోట కాంక్షే పాల్గొంటారు.

సింహం:— వ్యాపారంలో క్రమమీద అనుకూలత లభిస్తుంది. ఇతరుల వివిధత్వం మీరు ప్రయోజన పొందవలసి వస్తుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

కన్య:— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలించగలవు. సంతానానికి శుభ్ర సంతోషాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది.

తుల:— అన్ని వ్యవహారాల్లోను పరిణతం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. బంధువులను సహాయం చేస్తారు.

వృశ్చికం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు లాభించ గలవు. కోర్టు వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు:— అన్ని వ్యవహారాల్లోనూ మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు.

మకరం:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. నిరోధ కాంక్షే పాల్గొంటారు.

కుంభం:— ఈ దినం మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. మీ తాలూకు పనులు పోవచ్చును. సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు.

మీనం:— మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో మాటసాయం లభిస్తాయి.

—మహేష్

రాష్ట్ర సమస్య పరిష్కారంలో ఏ మాత్రం జాప్యం తగదు

—కొండా లక్ష్మణ్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించిన ప్రధాన ఉద్దేశ్యం పూర్తిగా నెరవేరిందనీ, భవిష్యత్ కార్యాచరణను త్వరపరచటానికి కేంద్ర నాయకులు చిత్తశుద్ధిగా పనిచేస్తున్నారనీ, యింకా ఎంతమాత్రం జాప్యం జరిగినా పరిస్థితి క్షీణించవచ్చునని మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ నిన్న యిక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ తెలియ జేశారు.

"దేశం యిప్పుడు తీవ్రమైన ఆర్థిక ప్రతిష్టంభనలో చిక్కుకొని వున్నది. నష్టకారు. వర్షాలవారి బాధ మరీ ఎక్కువగా వుంది. ప్రస్తుత ప్రతిష్టంబనను ప్రతిఘటించటానికి అందరూ నిజమైన జాతీయ దృష్టితోను, మానవతాభావంతోను తమ మధ్యగల రాజకీయ విభేదాలను, వివాదాలను పక్కపెట్టి యావచ్ఛక్తితో కృషి చేయాలి" అని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్బోధించారు.

సామాన్య ప్రజలలో యిప్పుడు కొంత అసంతృప్తి కనిపిస్తున్నప్పటికీ, శ్రీమతి ఇందిరాగాంధిని తమ నిజమైన ఉత్తేజకరమైన నాయకులుగా వారు భావిస్తున్నారనీ, తమ లక్ష్యమైన ఐశ్వర్య, అభ్యుదయ సాధన కృషికి ఆమె ఒక్కరే నాయకత్వం వహించగలదని వారు విశ్వసిస్తున్నారనీ ఆయన చెప్పారు.

ఈ క్లిష్టసమయంలో ప్రధాన మంత్రిని గట్టిగా బలపరచవలసినదిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రపంచవ్యాప్తంగా

ఆహారం రేషనింగ్!

మనీలా, ఆగస్టు 12: వచ్చేపదేళ్ళలో వ్యవసాయోత్పత్తులు పెరగకపోతే ప్రపంచవ్యాప్తంగా ఆహారపు రేషనింగ్ లేక పోషణినిలంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డా: పాల్—మరే హెచ్చరి అన్నారు.

ఆహారోత్పత్తి సంవృద్ధిశాలలో సాలుకు 4 శాతం చొప్పునా, వర్ధమానదేశాలలో ఒకశాతం చొప్పునా పెరుగుతూండగా, ప్రపంచజనాభా దాదాపు 3శాతం చొప్పున పెరుగుతున్నదనీ, వర్ధమానదేశాలు ఆహారాన్ని తాము పండించుకుంటే కాని అభివృద్ధి సాధ్యంకాదనీ ఆయన అన్నారు.

సరుకు దాచేవారిపై కఠిన చర్య

ప్రభాకరరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12: నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ప్రస్తుత తీవ్రపరిస్థితిలో ఎవరూ ప్రమత్తంగా వుండే వీల్లేదని మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి మొన్న రాత్రి యిక్కడ హైదరాబాద్ పౌరుల సంక్షేమ సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ హెచ్చరించారు. అధిక ధరల పట్ల నిరసన తెలియజేయటం కోసం యీ సమావేశం ఏర్పాటు చేయబడింది.

నగర కాంగ్రెస్ సంఘం కోశాధికారి శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ధరలు పెంచే వారిపైన, సరుకు నిలవ చేసే వారి పైన గట్టి చర్య తీసుకోటానికి ప్రభుత్వం ఎంతమాత్రం సంకోచించరాదని శ్రీ ప్రభాకరరెడ్డి సూచించారు.

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, ఆగస్టు 11: ఈవారం నూనె, పప్పులు ధరలు మరికొంత తగ్గాయి. వారం మొదట్లోవున్న వేరుసెనగ నూనె ధర రు. 790 నుండి వారాంతానికి రు. 760కి తగ్గింది.

వేపనూనె ధర గూడా రు. 340. నుండి రు. 333 కి తగ్గింది. వారం చివర్లో వ్యాపారం జరుగలేదు. దక్షిణి ఆర్కాటు మార్కెట్లకు ఈ వారం 10,750 బస్తాల వేపనూనె కోరమాండల్ పప్పు వచ్చింది. పక్కా ధర రూ. 335 నుండి వారాంతానికిరు. రూ. 320—330 కి తగ్గింది. వారాంతంలో ధరలు ఇలా ఉన్నాయి:—

పప్పిబియ్యం:—నెల్లూరు పాతవి (72 కె. జి.) రూ. 130 నుండి రూ. 135., కివిడి పాతవి (75 కె. జి.) రూ. 135 నుండి రూ. 137., ఐ. ఆర్. 20 (72 కె. జి.) రూ. 112 నుండి రూ. 113, చిల్లరగా (2 లీటర్లు) నెల్లూరు 3.10., కివిడి రూ. 3.00 నుండి రూ. 3.25., ఉప్పుడు బియ్యం:—శిరుమణి (75 కె. జి.) రూ. 106 నుండి రూ. 108., సి. వో25 (75 కె. జి.) రూ. 97 నుండి రూ. 98., ఎ. డి. టి.—8 (75 కె. జి.) రూ. 105 నుండి రూ. 107, చిల్లరగా (2 లీటర్లు) శిరుమణి రూ. 2.25 నుండి రూ. 2.50., కార్ రూ. 2.00. శనగలు:—(క్వింటా) రూ. 208. శనగపప్పు:—(క్వింటా) రూ. 235 నుండి రూ. 238., చిల్లరగా లీటరు రూ. 2.20 నుండి రూ. 2.40., బటానీ: (క్వింటా) రూ. 220 నుండి రూ. 221., బటానీపప్పు:—(క్వింటా) రూ. 212 నుండి రూ. 215., చిల్లరగా లీటరు రూ.2.00., కందులు:—(క్వింటా) గోండా ఎర్రవి రూ.167 కందిపప్పు:—(90 కె. జి.) రూ. 165 నుండి రూ. 230., చిల్లరగా లీటరు రూ. 2.20 నుండి రూ. 2.70. మినుములు:—(క్వింటా) విజయవాడ రూ. 190 నుండి రూ. 192., గుంటూరు రూ. 195, కటక్ రూ. 160, మినపప్పు:—(90 కె. జి.) రూ. 215 నుండి రూ. 230, చిల్లరగా లీటరు రూ. 2.40 నుండి రూ. 260, పెసలు:—(క్వింటా) వరంగల్లు రూ. 215, పెసరపప్పు:—(90 కె. జి.) రూ. 240 నుండి రూ. 250, చిల్లరగా లీటరు రూ. 2.50 నుండి రూ. 2.65, మిరప:—(క్వింటా) రామనాథపురం బెస్టు రూ. 545 నుండి రూ. 550, పారి రూ. 410, చిల్లరగా కె. జి. రూ. 5.70 నుండి రూ. 5.80, నల్లబెల్లం:—(క్వింటా) జాక్‌నగర్ పెద్దవి రూ. 320 నుండి రూ. 330, చిన్నవి రూ. 240 నుండి రూ. 250, చిల్లరగా కె. జి. రూ. 3.00 నుండి రూ. 3.50, ధనియాలు:—(క్వింటా) గుంటూరు రూ. 270, గుంతకల్లు రూ. 250, చిల్లరగా కె. జి. రూ. 3.20 నుండి రూ. 3.30 చింతపండు:—(క్వింటా) 1973 స్పెషల్ రూ. 470 నుండి రూ. 480, 1 వ రకం రూ. 420 నుండి రూ. 430, రెండవ రకం రూ. 400 నుండి రూ. 410, 72 1 వ రకం రూ. 370 నుండి రూ. 380, రెండవ రకం రూ. 350 నుండి రూ. 360, 1971—1 వ రకం రూ. 280 నుండి రు.300, రెండవ రకం రూ. 250 నుండి రూ. 260, చిల్లరగా కె. జి. రూ. 3.50 నుండి రూ. 4—75. బెల్లం:—స్పెషల్ రూ. 220 నుండి 230, 1 వ రకం రూ. 200 నుండి రూ. 210, రెండవ రకం రూ. 190 నుండి రూ. 195, చిల్లరగా కె. జి. రూ. 1.65 నుండి రసా. 2.30. కుంకుళ్ళు:—(క్వింటా) రూ. 210 నుండి రూ. 215., చిల్లరగా కె. జి. రూ. 2.40. వనపు:—(క్వింటా) పేలం రూ. 485 నుండి రూ. 500, ఈరోడ్డు రూ. 420 నుండి రూ. 440., చిల్లరగా కె. జి. రూ. 6.00.

హైదరాబాద్ శనివారంరేసుల ఫలితాలు

(అశ్వఘోష్)

హైదరాబాద్, ఆగస్టు 12: నిన్న యిక్కడ జరిగిన గుర్రపు పందెముల ఫలితాలు దిగువ తెల్పబడినాయి:

మొదటి రేసు

1. ప్రెట్టీగర్ల్ విన్ రు. 22
   ప్లేస్ రు.8.50
2. రిగ్లెస్ ప్లేస్ రు. 6.50
   పోర్‌కాస్ట్ : రు. 46
   క్వినెల్లా : రు. 22

రెండవ రేసు

1. గ్లాస్లిజెట్ విన్ రు. 9
   ప్లేస్ రు. 8
2. ఫర్ ప్లేస్ రు. 9.50
   పోర్‌కాస్ట్ : రు. 33
   క్వినెల్లా రు. 22

మూడవ రేసు

1. జిగ్రి దోస్త్ విన్ రు. 5
   ప్లేస్ రు. 9
2. రోమన్ ఎంప్రెస్ ప్లేస్ రు. 13
3. సైన్ వ్యాలీ ప్లేస్ రు. 14
   పోర్‌కాస్ట్ రు. 45
   క్వినెల్లా రు. 31

నాలుగవ రేసు

1. పెట్రియట్ విన్ రు. 5
   ప్లేస్ రు. 5
2. ఫెయిర్ ప్లే ప్లేస్ రు.5.50
   పోర్‌కాస్ట్ రు. 13
   క్వినెల్లా రు. 10

అయిదవ రేసు

1. శ్రీ లక్ష్మి విన్ రు. 7
   ప్లేస్ రు. 6.50
2. కింగ్స్ ప్రైక్ ప్లేస్ రు. 6
3. మైకాలోగ ప్లేస్ రు.8.50
   పోర్‌కాస్ట్ రు. 46
   క్వినెల్లా రు. 21

ఆరవ రేసు

1. క్వీన్స్ ప్లెజర్ విన్ రు. 13
   ప్లేస్ రు. 6
2. హ్యాపీ వారియర్ ప్లేస్ రు.15.50
3. తాజమహల్ ప్లేస్ రు. 8.50
   పోర్‌కాస్ట్ రు. 72
   క్వినెల్లా రు. 59

జాక్‌పాట్: రు. 91 [174 టిక్కెట్లు]

టార్గెట్: రు. 48 [922 టిక్కెట్లు]

తనాలా: రు. 365 [17 టిక్కెట్లు]

మా ఊరి సమస్య

మందులు లేని అనుపత్రులు

(10 రూ.లు బహుమతి పొందిన లేఖ)

మా ఊరిలో మనుష్యులకు, పశువులకు రెండు ధర్మవైద్యశాలలు గలవు. పేరుకు మాత్రం ప్రభుత్వ ధర్మ వైద్యశాలలు. మందులు వుండవు. కొన్ని మందులున్నా అవి అక్కడివారికే స్వంతం.

కూరపాటి రామిరెడ్డి, ముస్సంగి (పో), తెనాలి (తా), గుం. జి.

న్యాయమా!

2 వేల జనాభాగల మా ఊరికి పోస్టాఫీసు లేదు. వెయ్యి మందిలేని ప్రక్కవూరికి పోస్టాఫీసు ఇచ్చారు. ఇది న్యాయమా?

ఏ. రామమోహనరెడ్డి, 9 వ తరగతి, తిప్పలూరు (గ్రా), టి. సుంకేసుల (పో) కమలాపురం (తా), కడప జి.

మరుగుదొడ్డి కొరత

